विधायी II अनुभाग
राजभाषा खण्ड
डा. सं.........
तारीख........

रजिस्ट्री सं डि/२२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5-00 Paise.
మూల్యము రు. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग : XVI अनुभाग : 1
**Part XVI Section 1.**
భాగము XVI అనుభాగము I

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ दिसंबर १९८९/२७ अग्रहायन १९११ शक | खंड. ४ |
| No. 2 | New Delhi | Monday | 18th December 1989/27 Agrahayan 1911 Saka | Vol. 4 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18వ డిశంబరు 1989/27వ అగ్రహాయన 1911 శక | సంపుటము 4 |



## MINISTRY OF LAW AND JUSTICE
**( Legislative Department )**

New Delhi, 3rd June, 1989/13 Jyeshtha 1911 Saka

The translations in Telugu of (1) The Hindu Marriage Act, 1955 (Act 25 of 1955) (2) The Probation of Offenders Act, 1958 (Act 20 of 1958) and (3) The Indian Divorce Act, 1869 (Act 4 of 1869), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 3 జూన్, 1989/13 జ్యేష్ఠ 1911 శక.

(1) ది హిందూ మ్యారేజీ యాక్టు, 1955 (1955 లోని 25వ చట్టము) (2) ది ప్రొబేషన్ అఫ్ అఫెండర్స్ యాక్టు, 1958 (1958 లోని 20వ చట్టము) మరియు (3) ది ఇండియన్ డైవర్సు యాక్టు, 1869 (1869 లోని 4వ చట్టము), ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అపరాధుల పరివీక్షణ చట్టము, 1958

## (1958 లోని 20వ చట్టము)

[16 మే, 1958]

అపరాధులను పరివీక్షణపై లేక తగురీతిని మందలించి విడుదల చేయుటకును, దానికి సంబంధించిన విషయములను గూర్చియు నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క తొమ్మిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనముచేయబడినది :-

**1** (1) ఈ చట్టమును అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2 ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3 ఇది ఒక రాజ్యములో, ఆ రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచనద్వారా నియతము చేయు తేదీన అమలులోకి వచ్చును; మరియు రాజ్యము నందలి వేరు వేరు భాగములలో వేరు వేరు తేదీలు నియతము చేయబడవచ్చును.

**2.** ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప- నిర్వచనములు.

(ఎ) 'స్మృతి' అనగా క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898, (1898లోని 5వ చట్టము) అని అర్థము.

(బీ) "పరివీక్షణాధికారి" అనగా 13వ పరిచ్ఛేదము క్రింద పరివీక్షణాధికారిగా నియమింపబడు లేక అట్లు గుర్తింపబడు అధికారి అని అర్థము;

(సీ) "విహితపరచబడిన", అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమావళిద్వారా విహితపరచబడిన అని అర్థము.

(డీ) ఈ చట్టములో ప్రయోగింపబడి, నిర్వచింపబడక, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 (1898 లోని 5వ చట్టము)లో నిర్వచింపబడిన పదములు, పదబంధములు స్మృతిలో క్రమముగా వాటికి ఏ అర్థము కలదో ఆ అర్థమును కలిగియుండును.

**3.** ఎవరేని వ్యక్తి భారతశిక్షాస్మృతి (1960 లోని 45వ చట్టము) యొక్క 379వ పరిచ్ఛేదము లేక 380 వ పరిచ్ఛేదము, లేక 381వ పరిచ్ఛేదము లేక 404వ పరిచ్ఛేదము లేక 420వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమును చేసెననిలేదా సదరు స్మృతి క్రింద గాని ఇతర శాసనము క్రిందగాని రెండు సంవత్సరములకు మించని కారావాసముతో లేక జుర్మానాతో లేక ఆ రెండింటితో శిక్షింపదగు ఏదేని అపధారమును చేసెనని నిశ్చయింపబడి, అతనిపై తత్పూర్వము దోషస్థాపన జరిగినదను రుజువు ఏదియు లేనపుడు, అతనిని దోషిగా నిశ్చయించిన న్యాయస్థానము అపరాధి శీలమును బట్టియు అపరాధ స్వభావముతో సహా కేసుయొక్క పరిస్థితులను బట్టియు అపరాధిని మందలించి విడుదలచేయుట సముచితమని అభిప్రాయపడినచో, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునందు ఏమియున్నప్పటికిని, ఆ న్యాయస్థానము అపరాధికి ఏదేని శిక్ష విధించుటకు బదులు, లేక 4వ పరిచ్ఛేదము క్రింద మంచి నడవడి పరివీక్షణపై విడుదల చేయుటకు బదులు, తగు రీతిని మందలించి విడుదల చేయవచ్చును. కొందరు అపరాధులను మందలించి విడుదల చేయుటకు న్యాయస్థానమునకు అధికారము.

విశదీకరణము :— ఈ పరిచ్ఛేదము నిమిత్తము, ఈ పరిచ్ఛేదము క్రిందగాని 4వ పరిచ్ఛేదము క్రింద గాని అంతకు పూర్వము అపరాధికి ప్రతికూలముగా చేయబడిన ఏదేని ఉత్తరువు, తత్పూర్వము జరిగిన దోషస్థాపనయందు చేరియుండును.

కొందరు అపరాధులను మంచి నడవడి పరివీక్షణపై విడుదల చేయుటకు న్యాయస్థానమునకు అధికారము.

**4.** (1) ఎవరేని వ్యక్తి మరణ దండనతో లేక యావజ్జీవ కారావాసముతో శిక్షింపదగని అపరాధమును చేసెనని నిశ్చయింపబడినపుడు, అతనిని దోషిగా నిశ్చయించిన న్యాయస్థానము, అపరాధి శీలమును బట్టియు అపరాధ స్వభావముతో సహా కేసుయొక్క పరిస్థితులను బట్టియు అపరాధిని మంచి నడవడి పరివీక్షణపై విడుదలచేయుట సముచితమని అభిప్రాయపడినచో, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునందు ఏమియున్నప్పటికిని, ఆ న్యాయస్థానము అపరాధికి తత్క్షణమే ఏదేని శిక్షను విధించుటకు బదులు, తాను ఆదేశించు మూడు సంవత్సరములకు మించని కాలావధిలో ఎపుడు పిలువనంపిన అపుడు హాజరై దండనోత్తరువును స్వీకరించుటకును, ఆ లోపున శాంతియుతముగా సత్ప్రవర్తనతో మెలగుటకును, హామీదారులతోగాని హామీదారులు లేకుండగాని అపరాధి బాండును వ్రాసి ఇచ్చిన మీదట అతనిని విడుదల చేయవలెనని ఆదేశించవచ్చును :

అయితే అపరాధికైనను, అతనికి హామీదారు ఎవరేని ఉన్నచో ఆ హామీదారుకైనను ఆ న్యాయస్థానము అధికారితను వినియోగించుచున్న స్థానములోగాని, అపరాధి వ్రాసిఇచ్చిన బాండు అమలులోనుండు కాలములో బహుశః అపరాధి నివసించుచోటగాని, నియతమైన నివాసస్థానము గలదని, లేక నియత మైన ఉపజీవిక కలదని న్యాయస్థానము తృప్తిచెందిననే తప్ప, ఆ న్యాయస్థానము అపరాధిని అట్లు విడుదల చేయవలెనని ఆదేశించరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ఉత్తరువును చేయుటకు పూర్వము, న్యాయస్థానము, ఆ కేసు విషయములో సంబంధిత పరివీక్షణాధికారి రిపోర్టు ఏదేని పంపినచో దానిని పర్యాలోచించ వలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ఉత్తరువును చేయునపుడు, అపరాధియొక్కయు ప్రజలయొక్కయు హితము దృష్ట్యా అపరాధిని పరివీక్షణాధికారి పర్యవేక్షణలో ఉంచుట సముచితమని న్యాయస్థానము అభిప్రాయ పడినచో, ఆ ఉత్తరువుతోపాటు అందు నిర్దిష్టమైన ఒక సంవత్సరమునకు మించని కాలావధిలో అందు పేర్కొనబడిన పరివీక్షణాధికారి పర్యవేక్షణలో అపరాధి ఉండవలెనని పర్యవేక్షణ ఉత్తరువును కూడ చేయవచ్చును, మరియు అపరాధిపై తగురీతి పర్యవేక్షణ చేయుట కొరకు, అవశ్యకమని తాను భావించు షరతులను అట్టి పర్యవేక్షణ ఉత్తరువునందు విధించవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద పర్యవేక్షణ ఉత్తరువునుచేయు న్యాయస్థానము అపరాధిని విడుదల చేయుటకు పూర్వము, ఆ ఉత్తరువులో నిర్దిష్టమైన షరతులను పాటింతుననియు, అపరాధి అదే అపరాధమును మరల చేయకుండుటకుగాను లేదా ఇతర అపరాధములను చేయకుండుటకుగాను, నివాస స్థలమునుగూర్చి, మత్తు పదార్థములను సేవించకుండుటను గూర్చి లేక ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, ఏదేని ఇతర విషయమునుగూర్చి న్యాయస్థానము విధించుట సబబని భావించు అదనపు షరతులనుకూడ పాటింతుననియు, హామీదారులతోగాని హామీదారులు లేకుండగాని బాండు వ్రాసి ఈయవలసినదిగా అపరాధిని కోరవచ్చును.

(5) ఉపపరిచ్ఛేదము (3) క్రింద పర్యవేక్షణ ఉత్తరువునుచేయు న్యాయస్థానము, ఉత్తరువులోని నిబంధనలను, షరతులను అపరాధికి విశదపరచవలెను, మరియు పర్యవేక్షణ ఉత్తరువుయొక్క నకలును ప్రతియొక్క అపరాధికి, హామీదారులు ఎవరేని ఉన్నచో, వారికి, సంబంధిత పరివీక్షణాధికారికి వెంటనే అందజేయవలెను.

**5.** (1) 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద అపరాధిని విడుదల చేయుమని ఆదేశించు న్యాయస్థానము, తాను సబబని తలచినచో_

విడుదలచేయబడిన అపరాధులను నష్ట పరిహారమును, ఖర్చులను చెల్లించ వలసినదని కోరుటకు న్యాయస్థానమునకు అధికారము.

(ఏ) అపరాధము చేయుటవలన ఏవ్యక్తికైనను కలిగిన నష్టము లేక హాని విషయమున న్యాయస్థానమునకు యుక్తమని తోచునట్టి నష్టపరిహారమును; మరియు

(బీ) చర్యలకైన ఖర్చులలో న్యాయస్థానమునకు యుక్తమని తోచునట్టిఖర్చులను. అపరాధి చెల్లింపవలెనని మరొక ఉత్తరువునుకూడ అదేసమయమున ఈయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువునుబట్టి చెల్లించవలసిన మొత్తమును స్మృతిలోని 386వ మరియు 387వ పరిచ్ఛేదములయొక్క నిబంధనల ననుసరించి జుర్మానావలె వసూలు చేయవచ్చును.

(3) అపరాధిపై తేబడిన అభియోగ విషయమునుండి ఉత్పన్నమైన ఏదేని దావాను విచారణచేయు సివిలు న్యాయస్థానము హాని పరిహారముల నొసగుటలో ఉపపరిచ్ఛేదము (1) క్రింద నష్టపరిహార రూపములో చెల్లింపబడిన లేక వసూలు చేయబడిన మొత్తమును లెక్కలోనికి తీసికొనవలెను.

**6.** (1) ఇరువదియొక్క సంవత్సరములలోపు వయసుగల ఎవరేనివ్యక్తి (యావజ్జీవ కారావాసము కానట్టి) కారావాసముతో శిక్షింపదగిన అపరాధమును చేసెనని నిశ్చయింపబడి నప్పుడు, అతనిని దోషిగా నిశ్చయించిన న్యాయస్థానము ఆ అపరాధి శీలమునుబట్టియు అపరాధ స్వభావముతో సహా కేసుయొక్క పరిస్థితులనుబట్టియు అతనిపై 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద చర్యతీసికొనుట వాంఛనీయముకాదని తృప్తిచెందిననే తప్ప అతనికి కారావాస శిక్షను విధించరాదు; అతనికి ఏదేని కారావాస శిక్షను విధించినచో అట్లుచేయుటకుగల కారణములను వ్రాసియుంచవలెను.

ఇరువదియొక్క సంవత్సరములలోపు వయసుగల అప రాధుల కారావాసమును గురించిన నిర్బంధ నలు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన అపరాధిని గురించి 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద చర్యతీసికొనుట వాంఛనీయమాకాదాయను విషయమునుగూర్చి న్యాయ స్థానము తృప్తిచెందుటకుగాను ఒక రిపోర్టును పంపవలసినదని న్యాయస్థానము పరివీక్షణాధికారిని కోరవలెను; అట్టి రిపోర్టు ఏదేని ఉన్నచో, దానిని, మరియు అపరాధియొక్క శీలమునకు, శారీరక, మానసికస్థితికి సబంధించి తమకు లభ్యమగు ఏదేని ఇతర సమాచారమునుకూడ పర్యాలోచించవలెను.

**7** 4వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (2) లోను లేక 6వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (2) లోను నిర్దేశింపబడి పరివీక్షణాధికారిచే పంపిబడిన రిపోర్టును, గోపనీయ మైనదిగా ఎంచవలెను:

పరివీక్షణాధికారి రిపోర్టు గోపనీయము.

అయితే, రిపోర్టు సారాంశమును అపరాధికి తెలియపరచుట సబబని న్యాయస్థానము తలచినచో అట్లు చేయవచ్చును, మరియు అందుతెలుపబడిన విషయములకు సంబద్ధమైన సాక్ష్యమును దాఖలుచేయుటకు అతనికి అవకాశము నొసగవచ్చును.

**8** (1) 4వ పరిచ్ఛేదము క్రింద అపరాధిని గూర్చి ఉత్తరువునిచ్చిన ఏదేని న్యాయ స్థానము, అపరాధి వ్రాసియిచ్చిన బాండుయొక్క షరతులను మార్చుటను గురించి పరివీక్షణాధికారి సమర్పించిన దరఖాస్తుపై ఆ అపరాధియొక్కయు, ప్రజలయొక్కయు హితము దృష్ట్యా అట్లు మార్చుట సముచితమనిగాని అవశ్యకమనిగాని అభిప్రాయపడినచో ఆన్యాయస్థానము అబాండు

పరివీక్షణ షరతులలో మార్పు.

అమలులో ఉన్న కాలావధిలో ఎప్పుడైనను మొట్టమొదటి ఉత్తరువు తేదీనుండి మూడు సంవత్సరములు మించకుండ ఆ బాండు అవధిని పొడిగించుటద్వారాగాని తగ్గించుటద్వారాగాని లేదా అందలి షరతులను మార్చుటద్వారాగాని లేదా అందు అదనపు షరతులను చేర్చుటద్వారాగాని ఆ బాండులో మార్పుచేయవచ్చును;

అయితే, విన్నవించుకొనుటకు అపరాధికిని, బాండునందు పేర్కొనబడిన హామీదారుకును లేదా హామీదారులకును అవకాశమీయకుండ అట్టి మార్పును దేనినైనను చేయరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయుటకు ప్రతిపాదింపబడిన ఏదేని మార్పునకు ఎవరేని హామీదారు సమ్మతింప నిరాకరించినచో, న్యాయస్థానము క్రొత్త బాండును వ్రాసి ఈయవలెనని అపరాధిని కోరవచ్చును; అపరాధి అట్లుచేయ నిరాకరించినచో లేక అట్లు చేయకుండినచో, న్యాయస్థానము అతనిని ఏ అపరాధము చేసిన దోషిగా నిశ్చయించెనో, ఆ అపరాధమునకై అతనికి శిక్ష విధించవచ్చును.

(3) దీనియందు ఇంతకుముందు ఏమియున్నప్పటికిని, అపరాధినిగూర్చి 4వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువునిచ్చు న్యాయస్థానము, పరివీక్షణాధికారిచేసిన దరఖాస్తుపై అపరాధియొక్క నడవడి దృష్ట్యా ఇకమీదట అతనిని పర్యవేక్షణలోనుంచుట అనావశ్యకమని తృప్తిచెందినయెడల అపరాధి వ్రాసిఇచ్చిన బాండును లేక బాండ్లను ఉన్మోచన చేయవచ్చును.

బాండు షరతులను అపరాధి పాటించనపుడు ప్రక్రియ.

**9.** (1) అపరాధినిగూర్చి 4వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువునిచ్చు న్యాయస్థానమునకైనను, అపరాధి చేసిన మూల అపరాధమునుగూర్చి అతనిపై చర్యతీసుకొనగలిగియుండెడి ఏ న్యాయస్థానమునకైనను, పరివీక్షణాధికారి రిపోర్టుపైగాని, అన్యథాగాని, అపరాధి వ్రాసిఇచ్చిన బాండుయొక్క లేక బాండ్లయొక్క షరతులను వేటినైనను అతడు పాటించలేదని విశ్వసించుటకు కారణమున్నచో ఆ న్యాయస్థానము అతని అరెస్టుకై వారంటు జారీచేయవచ్చును లేక సబబని, తలచినచో, అతనికిని, అతని హామీదారులెవరైనను ఉన్నచో, వారికిని సమనును, అతనిని లేక వారిని ఆ సమనులో నిర్దిష్టమైన సమయమున తన సమక్షమున హాజరుకావలెనని కోరుచు జారీచేయ వచ్చును.

(2) అపరాధి ఆ విధముగా ఏ న్యాయస్థానము సమక్షమునకు తేబడెనో లేక దేని సమక్షమున హాజరగునో ఆన్యాయస్థానము కేసు సమాప్తమగువరకు అతనిని తిరిగి అభిరక్షలో నుంచుటకు పంపవచ్చును లేదా కేసును ఆకర్ణించుటకు తాను నియతపరచిన తేదీన హాజరగుటకై హామీదారుతోగాని హామీదారు లేకుండగాని, అతనికి జామీను మంజూరు చేయవచ్చును.

(3) కేసును ఆకర్ణించిన తరువాత, అపరాధి తాను వ్రాసిఇచ్చిన బాండుయొక్క లేక బాండ్లయొక్క షరతులను వేటినైనను పాటించలేదని న్యాయస్థానము అభిప్రాయపడినచో, అది వెంటనే–

(ఏ) మూల అపరాధమునకై అతనికి శిక్ష విధించవచ్చును; లేక

(బీ) అపరాధి బాండుయొక్క షరతులను పాటించకుండుట, మొదటిసారియైనయెడల, బాండు అమలులో కొనసాగుటకు భంగముకలుగకుండ, అపరాధికి ఏబది రూపాయలకు మించని శాస్తిని విధించవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (3) యొక్క ఖండము (బీ) క్రింద విధింపబడిన శాస్తిని న్యాయస్థానము నియతపరచిన కాలావధిలో అపరాధి చెల్లించనిచో, న్యాయస్థానము అతనికి మూల అపరాధమునకై శిక్ష విధించవచ్చును.

**10** (1) ఈ చట్టము క్రింద వ్రాసియాయబడిన బాండ్ల విషయములోను, హామీదారుల విషయములోను, స్మృతియొక్క పరిచ్ఛేదములు 122, 126, 126-ఏ, 406-ఎ 514, 514-ఏ, 514-బీ మరియు 515 యొక్క నిబంధనలు వీలైనంతమేరకు, వర్తించును. హామీదారులనుగూర్చిన నిబంధనలు.

**11** (1) స్మృతిలోగాని ఏదేని ఇతర శాసనములోగాని ఏమియున్నప్పటికిని, అపరాధిని విచారణచేసి కారావాస శిక్షను విధించుటకు అధికారము ఒసగబడిన ఏ న్యాయస్థానమయినను, మరియు అపీలులోగాని పునరీక్షణకైగాని కేసువచ్చినట్టి ఉన్నత న్యాయస్థానమయినను, అట్టి ఎదేని ఇతరన్యాయస్థానమయినను, ఈ పట్టము క్రింద ఏదేని ఉత్తరువును ఈయవచ్చును. చట్టముక్రింద ఉత్తరువును చేయుటకు సమర్థతగల న్యాయస్థానములు, అపీలు, పునరీక్షణ, మరియు అపీలు, పునరీక్షణలలో న్యాయస్థానముల అధికారములు.

(2) స్మృతిలో ఏమియునప్పటికిని, (ఉన్నత న్యాయస్థానము గాక) అపరాధిని విచారణచేయు ఏదేని న్యాయస్థానముచే 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు ఈయబడినయెడల, ఆ న్యాయస్థానపు దండనోత్తరువులపై సాధారణముగ ఏ న్యాయస్థానమునకు అపీళ్లు చేసికొననగునో ఆ న్యాయస్థానమునకు అ ఉత్తరువుపై అపీలు చేసికొననగును.

(3) ఇరువదియొక్క సంవత్సరములలోపు వయసుగల ఎవరేని వ్యక్తి అపరాధము చేసిన దోషిగా చిశ్చయింపబడిన 3వ పరిచ్ఛేము లేక 4వ పరిచ్ఛేదము క్రింద అతనిపై చర్య తీసుకొనుటకు న్యాయస్థానము నిరాకరించి అతనిపై, జుర్మానాతో గాని, జుర్మానా లేకుండా గాని అపీలు లేనట్టి లేక అపీలు చేయబడనట్టి ఏదేని కారావాస దండన విధించిన ఏ నందర్భములోనైనను, స్మృతిలోగాని ఏదేని ఇతర శాసనములోగాని ఏమియున్నప్పటికిని, ఆ న్యాయస్థానపు దండనోత్తరువులపై సాధారణముగా ఏ న్యాయస్థానమునకు అపీళ్లు చేసికొననగునో ఆ న్యాయస్థానము, తనంత తానుగా గాని, దోషస్థాపితుడైన వ్యక్తి లేక పరివీక్షణాధికారి పెట్టుకొన్న దరఖాస్తుపైగాని, ఆ కేసు రికార్డును తెప్పించుకొని, పరీక్షించి దానిపైతాను నబబని తలచిన ఉత్తరువు నీయవచ్చును.

(4) అపరాధినిగూర్చి 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు ఈయబడినప్పుడు, అపీలు న్యాయస్థానముగాని తన పునరీక్షణ అధికారమును వినియోగించుచున్న ఉన్నత న్యాయస్థానముగాని, ఆ ఉత్తరువును త్రోసివేసి దానికి బదులు శాసనానుసారముగ అట్టి అపరాధికి శిక్షను విధించవచ్చును:

అయితే, అపీలు న్యాయస్థానముగాని పునరీక్షణచేయు ఉన్నత న్యాయస్థానముగాని అపరాధిని దోషిగా నిశ్చయించిన న్యాయస్థానము విధించగలిగియుండిన శిక్షనుమించిన శిక్షను విధించరాదు.

**12** ఏదేని ఇతర శాసనమునందేమి యున్నప్పటికిని, ఏవరేని వ్యక్తి ఒక అపరాధము చేసిన దోషిగా నిశ్చయింపబడి 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలక్రింద అతనిపై చర్యతీసికొనబడినచో అ శాసనముక్రింద అపరాధ దోషస్థాపనవలన కలుగు ఏదేని నిరర్హతకు అతడు గురికారాదు. దోషస్థాపనవలన కలుగు నిరర్హత తొలగింపు.

అయితే, 4వ పరిచ్ఛేదము క్రింద విడుదల చేయబడిన పిమ్మట మూల అపరాధమునకు ఆ తరువాత శిక్షింపబడిన వ్యక్తికి ఈ పరిచ్ఛేదములోని దేదియువర్తించరాదు.

**13** (1) ఈ చట్టము క్రింద పరివీక్షణాధికారి— పరివీక్షణాధికారులు.

(ఏ) రాజ్యప్రభుత్వము పరివీక్షణాధికారిగా నియమించిన లేక రాజ్యప్రభుత్వము అట్లుగా గుర్తించిన వ్యక్తియైయుండవలెను; లేక

(బి) రాజ్య ప్రభుత్వము ఈ విషయమున గుర్తించిన ఒక సంఘముచే ఇందు నిమిత్తము ఏర్పాటు చేయబడిన వ్యక్తియైయుండవలెను. లేక

(సి) ఏదేని అసాధారణమైన సందర్భములో, ఆ కేసుయొక్క ప్రత్యేక పరిస్థితులలో పరివీక్షణాధికారిగా వ్యవహరించుటకు న్యాయస్థానము అభిప్రాయములో యోగ్యుడైన ఎవరేని ఇతర వ్యక్తియైయుండవలెను.

(2) 4వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువునిచ్చు న్యాయస్థానము లేక తత్సయమున అపరాధి నివసించియుండు జిల్లాయొక్క జిల్లా మేజిస్ట్రేటు, పర్యవేక్షణ ఉత్తరువులో పేర్కొనబడిన వ్యక్తి స్థానములో పరివీక్షణాధికారినెవరినైనను ఎప్పుడైనను నియమించవచ్చును.

విశదీకరణము :—ఈ పరిచ్ఛేదము నిమిత్తము ప్రెసిడెన్సీ నగరమును ఒక జిల్లాగను ముఖ్య ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటును ఆ జిల్లాయొక్క జిల్లామేజిస్ట్రేటుగను భావింపవలెను.

(3) పరివీక్షణాధికారి ఈ చట్టము క్రింద తన కర్తవ్యమును నిర్వహించుటలో తత్సమయమున అపరాధి నివసించియుండు జిల్లాయొక్క జిల్లామేజిస్ట్రేటు నియంత్రణకు లోబడియుండును.

పరివీక్షణాధికారుల కర్తవ్యములు.

**14.** విహితపరచబడు షరతులకును నిర్బంధనలకును లోబడి, పరివీక్షణాధికారి—

(ఏ) అపరాధము మోపబడిన వ్యక్తిపై చర్య తీసికొనుటకై అత్యంత ఉచితమైన పద్ధతిని నిర్ధారణ చేయుటలో న్యాయస్థానమునకు తోడ్పడుటకుగాను, న్యాయస్థానపు ఆదేశాను సారముగ అట్టి వ్యక్తి పరిస్థితులను లేక అతని ఇంటి పరిసరములను గూర్చి పరిశీలించి న్యాయస్థానమునకు రిపోర్టులు సమర్పించవలెను;

(బి) పరివీక్షణాధీనులయొక్కయు తన పర్యవేక్షణక్రింద ఉంచబడిన ఇతర వ్యక్తుల యొక్కయు పర్యవేక్షణ చేయవలెను; అవశ్యకమైనయెడల వారికి తగిన ఉద్యోగమును సమకూర్చుటకు ప్రయత్నించవలెను;

(సి) న్యాయస్థానపు ఉత్తరువు ప్రకారము చెల్లించవలసిన నష్టపరిహారమునుగాని ఖర్చులనుగాని చెల్లించుటలో అపరాధులకు సలహానొసగి సహాయపడవలెను;

(డి) 4వ పరిచ్ఛేదముక్రింద విడుదల చేయబడిన వ్యక్తులకు, విహితపరచబడు విషయములలోను, రీతిలోను సలహానొసగి సహాయపడవలెను; మరియు

(ఇ) విహితపరచబడు ఇతర కర్తవ్యములను నిర్వర్తించవలెను.

పరివీక్షణాధికారులు పబ్లికు సేవకులగుట.

**15.** ప్రతి పరివీక్షణాధికారియు, ఈ చట్టమునననుసరించి నియమించిన ప్రతి ఇతర అధికారియు, భారత శిక్షాస్మృతి (1860లోని 45వ చట్టము) యొక్క 21వ పరిచ్ఛేదము క్రింద పబ్లికు సేవకులుగా భావింపబడవలెను.

సద్భావపూర్వకముగ తీసికొనిన చర్యలకు రక్షణ

**16.** ఈ చట్టమును లేక దానిక్రింద చేయబడిన ఏవేని నియమములను లేక ఉత్తరువులను అనుసరించి సద్భావ పూర్వకముగ చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనిని గూర్చియైనను రాజ్యప్రభుత్వముపైగాని ఈ చట్టము క్రింద నియమింపబడిన ఎవరేని పరివీక్షణాధికారిపైగాని ఎవరేని ఇతర అధికారిపైగాని ఏ దావాయైనను ఇతర శాసనిక చర్యయైనను తేబడరాదు.

నియమములనుచేయు అధికారము

**17.** (1) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకై రాజ్యప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వ ఆమోదముతో రాజపత్రములో అధిసూచనద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైనచెప్పబడిన అధికారముయొక్క వ్యాపకతకు భంగము లేకుండను, అట్టినియమములు ఈ క్రింది అన్నింటికిని లేక వాటిలో వేటి కైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఏ) పరివీక్షణాధికారుల నియామకము, వారిసేవా నిబంధనలు, షరతులు, వారుతమ అధికారితను వినియోగించవలసిన ప్రాంతము;

(బీ) ఈ చట్టముక్రింద పరివీక్షణాధికారుల కర్తవ్యములు, వారు రిపోర్టులను సమర్పించుట;

(సీ) 13వ పరిచ్ఛేదముయొక్క ఉపరిచ్ఛేదము (1) లోని ఖండము (బీ) నిమిత్తము సంఘములను ఏ షరతులపై గుర్తించవలెను;

(డీ) పరివీక్షణాధికారులకు ప్రతిమూల్యమును, ఖర్చులనుచెల్లించుట లేదా పరివీక్షణాధికారులను ఏర్పాటుచేయు ఏదేని సంఘమునకు సబ్సిడీనిచెల్లించుట; మరియు

విహితపరచబడవలసిన లేక విహితపరచబడదగిన ఏదేని ఇతర విషయము.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన అన్ని నియమములు, ముందుగా ప్రచురింపబడవలెనను షరతుకు లోబడియుండును; మరియు వాటినిచేసిన తరువాత వీలైనంతత్వరగా రాజ్యశాసనమండలి సమక్షమునఉంచవలెను.

**18.** సంస్కరణ పాఠశాలల చట్టము, 1897 (1897లోని 8వ చట్టము) యొక్క 31వ పరిచ్ఛేదములో, లేక అవినీతినివారణ చట్టము, 1947 (1947లోని 2వ చట్టము) యొక్క 5వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) లో, లేక ఏదేని రాజ్యమునందు బాలకాపరాధులకు సంబంధించిగాని బోర్స్టల్ పాఠశాలలకు సంబంధించిగాని అమలులోనున్న ఏదేని శాసనములోగల నిబంధనలకు ఈ చట్టములోని దేదియు భంగముకలిగించదు.

కొన్ని అనుశాసనముల అమలుకు వ్యావృత్తి

**19,** 18వ పరిచ్ఛేదముయొక్క నిబంధనలకులోబడి స్మృతిలోని 562వ పరిచ్ఛేదము, ఈ చట్టము అమలులోనికితేబడిన రాజ్యములలో, లేక అందలి భాగములలో వర్తించకుండును.

కొన్ని ప్రాంతములలో స్మృతిలోని 562వ పరిచ్ఛేదము వర్తించకుండుట.